ప్రజాశక్తి

ఆదివారం 15 జనవరి 2023   8 పేజీలు

గుంటూరు

పల్నాడు

భోగి మంటల్లో జీవో ప్రతులు

జీవో 1ని రద్దు చేయాలని నాయకుల డిమాండ్

ధాన్యం కొనుగోలు మందగమనం

వార్తలు లోపలి పేజీల్లో

సందడిగా సంక్రాంతి సంబరాలు

మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు

ASR CONVENTION

మీ ఇంట శుభకార్యం ఏదైనా .... ఒక్కసారి ఏ.యస్.ఆర్. కన్వెన్షన్‌ను సందర్శించిన తరువాత మీ నిర్ణయం తీసుకోండి

- వివాహము
- నిశ్చయ తాంబూలాలు
- రిసెప్షన్ ❖ పుట్టిన రోజు వేడుకలు
- గెట్ టు గెదర్ ❖ ప్రొడక్ట్ లాంచింగ్
- కార్పొరేట్ లాంచింగ్
- ఎక్స్‌పోస్ ❖ ఎగ్జిబిషన్
- కాన్ఫరెన్స్

10 గెస్ట్ రూమ్స్ కలవు.

300 కార్లకు పార్కింగ్ సౌకర్యం కలదు.

బుకింగ్ కొరకు సంప్రదించండి :
నేషనల్ హైవే (ఎన్‌హెచ్-65), Y. జంక్షన్ దగ్గర, లాల్‌పురం, గుంటూరు - 522017.
94407 94747, 9866954747

గుంటూరు పట్టణంలోనే తొలిసారిగా
పెళ్ళిపట్టుచీరలకు సువిశాలమైన ప్రత్యేకమైన లాంజ్ కలిగిన ఏకైక షోరూం

నిశ్చితార్థ పట్టు | నలుగు పట్టు | ముహూర్త పట్టు | వేడుక పట్టు | పూజా పట్టు | ఆలయం పట్టు

కంచిపట్టు, ఇక్కత్ పట్టు, బెనారస్ శారీస్, ఉప్పాడ శారీస్, పైఠాని శారీస్, పటోలస్ శారీస్, చందేరి శారీస్, కోట శారీస్, గద్వాల శారీస్, హ్యాండ్లూమ్ శారీస్, డిజైనర్ ఫ్యాన్సీ శారీస్, చుడిదార్స్, గాగ్రాస్, సల్వార్స్, డ్రెస్ మెటీరియల్స్, వెస్టర్న్‌వేర్ అన్నీ లేటెస్ట్ ట్రెండ్స్...

కాంచీపురం మురుగన్ శిల్క్స్
SMR కాంప్లెక్స్, B.E.D కాలేజ్ ఎదురుగా,
లాడ్జి సెంటర్, కొరిటెపాడు రోడ్, గుంటూరు.

ఖాతాదారులకు, కొనుగోలుదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
సంక్రాంతి శుభాకాంక్షలు

సుదీర్ఘ అనుభవం ఉన్న యాజమాన్యంచే నడుపబడుచున్న సంస్థ

శ్రీ వెంకటేశ్వర రైస్ ట్రేడింగ్ కంపెనీ
2/18 బ్రాడీపేట, గుంటూరు

అత్యున్నత ప్రమాణాలతో రాజీ లేకుండా పరిపూర్ణ పౌష్టికాహారం గల
బియ్యం నాణ్యమైన ప్యాకింగ్‌తో... అందరికీ అందుబాటు ధరల్లో లభించును
అన్ని రకముల బియ్యం, తవుడు, నూకలు హోల్‌సేల్ ధరలకే అమ్మబడును

25 KG నుండి గుంటూరు సిటీ మొత్తానికి ఉచిత డోర్ డెలివరీ ఇవ్వబడును

ఆర్డర్ కొరకు ☎0863-2222647, 9246484356

గింజ గింజకు మధురానుభూతి... GSR రైస్‌తో...

బెలూన్లు ఎగుర వేస్తున్న ఎంపి, మేయర్, ఎమ్మెల్సీ, కమిషనర్, ఎమ్మెల్యే తదితరులు

సందడిగా సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక యన్‌టిఆర్ స్టేడియంలో జిఎంసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు 3వ రోజు భోగి మంటలు, భోగి పళ్ళు, గంగిరెద్దులు, డప్పు విన్యాసాలతో సందడి నెలకొన్నంది. మేయర్ కావటి శివనామనోహర్‌నాయుడు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, కమిషనర్ కీర్తి చేకూరి, యార్డు ఛైర్మన్ చంద్రగిరి ఏసురత్నం తదితరులు నత్యాలు ఆకట్టుకున్నాయి. శనివారం కార్యక్రమంలో ఎంపి అయోధ్య రామిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం భోగి మంటలతో ప్రారంభమైన సంబరాల్లో చిన్నారులకు భోగి పండ్లు పోయడం, హరిదాసుల సందడి, గంగిరెద్దుల విన్యాసాలు, సెల్ఫీలు, గాలిపటాలు, పావురాలను ఎగరవేయడం, డప్పుల దరువులతో ఆద్యంతం ఉత్సాహంగా జరిగాయి. రెట్టించిన ఉత్సాహంతో నత్యాలు చేయడం, వారిని చూసి మేయర్, ఎమ్మెల్సీ, నగర కమిషనర్ దంపతులు కూడా వారితో కలిసి నత్యం చేశారు. ఈ సందర్భంగా అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ జిఎంసి సంక్రాంతి సంబరాలను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తూ నగరానికి పండుగ శోభను తెచ్చిందన్నారు. మేయర్ మాట్లాడుతూ మేయర్, ఎమ్మెల్సీ, కమిషనర్, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ తదితరులు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో తెలుగు వారి సంస్కృతి, సాంప్రదాయలు ఉట్టిపడేలా విద్యార్థులకు, మహిళలకు వివిధ రకాల పోటీలు నిర్వహించామన్నారు. ఎమ్మెల్సీ అప్పిరెడ్డి మాట్లాడుతూ జిఎంసి చేపట్టిన సంక్రాంతి సంబరాలతో గ్రామీణ వాతావరణం నెలకొన్నదని చెప్పారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రతి ఒక్కరిని అలరించేలా సంక్రాంతి సంబరాలు జరుగుతున్నాయని, సంస్కతీ, సంప్రదాయాలు తెలియడానికి తల్లిదండ్రులు తమ పిల్లలకు సంక్రాంతి సంబరాలకు తీసుకురావాలని కోరారు.కార్యక్రమంలో సిఎఫ్‌ఎస్‌ఎస్ సాఫ్ట్ వేర్ సర్వీసెస్ ఆఫ్ సిఎఫ్‌ఎంఎస్ అడిషనల్ సెక్రెటరి బి.సునీల్ కుమార్ రెడ్డి, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ కార్పొరేషన్ చైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్, డిప్యూటీ మేయర్ షేక్ సజీల పాల్గొన్నారు.

భోగి మంటల్లో నకిలీ జాబ్ కేలండర్లు

తెలుగు యువత నిరసన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నిరుద్యోగులకు ఏటా జనవరిలో జాబ్ క్యాలండర్లు విడుదల చేస్తామని చెప్పి సిఎం జగన్ మోసం చేశారని ఆరోపిస్తూ తెలుగు యువత ఆధ్వర్యంలో శనివారం ఉదయం బృందావన్‌గార్డెన్స్‌లో ఖాళీ జాబ్ క్యాలండర్లను భోగి మంటల్లో వేసి పార్టీ కార్యకర్తలు నిరసన తెలిపారు. జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కష్ణ మాట్లాడుతూ బోగీ పండుగ సందర్భంగా ప్రతియేటా జాబు క్యాలెండరు మెగా డిఎస్సిలు ఇస్తామని హామీలిచ్చి నిరుద్యోగులను మోసం చేయటాన్ని నిరసిస్తూ ఖాళీ జాబు క్యాలెండరు - 2022, 2023 ను ,ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన నల్లం చట్టం జి.ఓ నంబరు :1 ప్రతులను సి ఐ డి పెట్టిన అక్రమ కేసుల ఎఫ్ఐఆర్ కాపీలను భోగి మంటల్లో వేశామని అన్నారు. అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం ఉద్యోగాల విప్లవం తీసుకొస్తామని ప్రగల్బాలు పలికిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతి సంవత్సరం జనవరి 1 వ తేదీన జాబు క్యాలెండరు విడుదల చేస్తామని అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడుస్తున్నా ఇంత వరకు ఉద్యోగాలు భర్తీ చేయడంలేదన్నారు. జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, 38వ డివిజన్ అధ్యక్షులు మానం శ్రీనివాస్, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంచుమర్తి శేషు,జిల్లా తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షులు కొల్లిమర్ల రాము,గుత్తికొండ కిరణ్ ,ప్రచార కార్యదర్శి చెరుకుపల్లి నాగరాజు, కార్యనిర్వాహక కార్యదర్శి మన్నెం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు మందగమనం

- **ఉత్పత్తి అంచనా : ఐదు లక్షల టన్నులు**
- **ప్రభుత్వ లక్ష్యం : 37 వేలు టన్నులు**
- **కొనుగోలు చేసింది: 9 వేల టన్నులు**

(ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ఒక ప్రహసనంగా మారింది. అధికారులు చెబుతున్న మాటలకు, క్షేత్రస్థాయి నెలకొన్న పరిస్థితులకు పొంతన ఉంటడం లేదు. మిల్లర్లే నేరుగా కొనుగోలు చేస్తున్న పరిస్థితులు కన్పిస్తున్నాయి. రైతు భరోసాకేంద్రాలకు (ఆర్‌బికె) వచ్చిన రైతులను కూడా మిల్లర్ల వద్దకు పంపుతుండగా వారు తేమశాతంపై వారు మరోసారి పరీక్ష చేస్తున్నారు. మరో వైపు ప్రభుత్వ లక్ష్యంగా చాలా తక్కువగా ఉండటం వల్ల జిల్లాలో పండిన ధాన్యంలో దాదాపు 75 శాతం మిల్లర్లు నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న పరిస్థితులు కన్పిస్తున్నాయి. గుంటూరు జిల్లాలో 1.67 లక్షల వరి సాగు జరిగింది. 5 లక్షల టన్నుల దిగుబడి ఉత్పత్తి వస్తుందని అంచనా వేస్తున్నారు. అయితే ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన లక్ష్యం కేవలం 37 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే. దీంతో మొత్తం ఉత్పత్తిలో ప్రభుత్వం కొనుగోలు చేసేది కేవలం 8 శాతమేనని స్పష్టం అవుతుంది. ఇప్పటి వరకు కేవలం 9 వేల టన్నులు మాత్రమే కొనుగోలు చేశారు. మిల్లర్లు తాము ఇంత ధర ఇవ్వగలం. మీకు ప్రభుత్వం నుంచి సొమ్ము వచ్చిన తరువాత మిగిలిన తేడా సొమ్ము ఇవ్వాలని ఆంక్షలు పెడుతున్నారని తెలిసింది. దీంతో చాలా మంది రైతులు పొలాల్లోనే ధాన్యం అమ్మేస్తున్నారు. కొంత మందిమాత్రం కుప్పలు వేస్తున్నారు. రబీ పంటలు సాగు పూర్తయిన తరువాత కుప్పలను నూర్పిడి చేసి విక్రయించుకునేలా సిద్ధం అవుతున్నారు. ధాన్యం మద్దతు ధర ఈ ఏడాది క్వింటాలుకు ఏ గ్రేడు రూ.2060 కాగా, సాధారణ రకం రూ.2040 ఉంది. జిల్లాలో ఎక్కువ మంది రైతులు ఏగ్రేడు ధాన్యం పండిస్తున్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన మిల్లర్లు నగదు ఇచ్చి కొంత మంది రైతుల వద్ద క్వింటాలు రూ.1800 నుంచి రూ. 2 వేల వరకు కొనుగోలు చేస్తున్నారని తెలిసింది.ప్రభుత్వం నుంచి నిధులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి, ప్రభుత్వం ఆంక్షలు, రవాణా ఛార్జీలు,నిల్వ చేసుకునే అవకాశం లేని వారు పొలాల్లోనే విక్రయిస్తున్నారు. ప్రధానంగా తెలంగాణ వ్యాపారులు బిపిటి ధాన్యం కొనుగోలుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో బియ్యం ధరలు కూడా భారీగా పెరగడంతో తెలంగాణ వ్యాపారులు జిల్లాకుపెద్ద సంఖ్యలో వస్తున్నారని తెలిసింది. జిల్లాకు చెందిన మిల్లర్లు తేమశాతం నిబంధనతో ఆంక్షలుపెట్టడం వల్ల రైతులు ధాన్యం ఆరబెట్టుకునేందుకు నానా తంటాలు పడాల్సి వస్తోంది. దీంతో రైతులు మిల్లర్లు, వ్యాపారులకు పొలాల్లోనే విక్రయించుకుంటున్నారు. డెల్టా ప్రాంతంలో ఎక్కువ మంది రైతులు పొలాల్లో కుప్పలు వేసి రెండో పంట వేశారు. మంచి ధర వచ్చినప్పుడు విక్రయించుకోవాలన్న లక్ష్యంతో వరిని కోసి కుప్పలు వేసి రబీ సాగు వైపు మొగ్గుచూపారు.

తడిచిన ధాన్యం కొనండి : రైతు సంఘం

జిల్లాలో అక్టోబరులో అధిక వర్షాలకు తడిసిన ధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలని జిల్లా రైతు సంఘం కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్ కోరారు. నిబంధనలు సడలించాలని కోరారు. ధాన్యం కొనుగోలులో మిల్లర్ల ఆధిపత్యం తగ్గించాలని, ఆర్‌బికె సిబ్బంది బాధ్యత తీసుకుని ఖచ్చితంగా కొనుగోలు చేస్తారని నిర్ధారణ అయిన తరువాతనే మిల్లర్ వద్దకు పంపాలని ఆయన కోరారు. మాండూస్ తుపాను వల్ల నష్టపోయిన పైర్లకు సంబంధించి రైతులకు వెంటనే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు.

ప్రాధాన్యం పొందుతున్న కైరోప్రాక్టిక్ వైద్యం

కైరోప్రాక్టిక్... ప్రస్తుతం అందుబాటులో ఉన్న అత్యంత ప్రజాదరణ పొందుతున్న చికిత్స విధానం. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో బాగా ప్రాచుర్యంలో ఉంది. మన దేశంలో ఫిజియోథెరపిస్టులు మాన్యువల్ థెరపీ మీద తమకున్న పట్టు వల్ల ఈ వైద్య విధానాన్ని అభ్యసించి వాడుకలోకి తెస్తున్నారు. ఈ వైద్య విధానం గురించి పిహెచ్‌డి, ఫిజియో - కైరో ప్రాక్టర్ డాక్టర్ నాగ సతీష్ పలు విషయాలుతెలిపారు.

చికిత్సా విధానం తెలుపుతున్న డాక్టర్ నాగ సతీష్

ఎప్పుడు? - ఎలా?

డేవిడ్ డానియల్ పాల్మెర్ 1895లో ఈ తరహా విధానాన్ని కనిపెట్టారు. తర్వాత కాలంలో అతని తనయుడైన బిజె పాల్మెర్ ముందుకు నడిపించగా డాక్టర్ క్లారెన్స్ గోన్స్టెడ్ విభిన్నమైన, శాస్త్రీయబద్ధమైన మార్పులతో దీన్ని అమెరికాలో ప్రాచుర్యంలోకి తెచ్చారు. భారతదేశం లోని ఫిజియోథెరపిస్టులు వారికున్న మాస్కులోస్కెలిటల్ వ్యవస్థలోని అనుభవం, బయోమెకానికల్ లోపాల నిర్ధారణ - చికిత్సపై అవగాహన ఉండడం వల్ల ఫెలోషిప్ లేదా సర్టిఫైడ్ అస్టియోపతి - కైరోప్రాక్టిక్ కోర్సులను అభ్యసించి వారి వృత్తిలో భాగంగా దీన్ని అందిస్తున్నారు.

ఎవరికి ఉపయోగపడుతుంది?

కైరోప్రాక్టిక్ అనేది ఒక గ్రీకు పదం నుండి నిర్వచించిన పేరు. దీని అర్థం 'చేతులతో చేసేది' అని. మన శరీరంలోని అన్ని అవయవాలకు, వ్యవస్థలకు, కాలేయం, లివర్ గుండె, కిడ్నీలు, జీర్ణకోశ, ప్రత్యుత్పత్తి, కండరాలు, కీళ్లకు రక్తప్రసరణ ఉన్నట్లుగానే వెన్నుపూన నుండి వచ్చే నరాలు వాటి పని తీరును నిర్దేశిస్తాయి. అందువల్ల నడుం నొప్పులు, మెడనొప్పి, డిస్క్ సమస్యలు, సయాటికా, తిమ్మిర్లు, కాళ్ల చేతుల జాలు వంటి సమస్యలతో బాధపడుతున్న వారు సర్జరీకి వెళ్లే ముందుగా ఫిజియో కైరోప్రాక్టిక్ విధానాలను తప్పక ప్రయత్నించాలి.

నేటి జీవనశైలిలో చేసే అధిక ప్రయాణాలు, వృత్తి, లాప్‌టాప్, సెల్‌ఫోన్‌ల వాడకంతో భిన్నమైన భంగిమల్లో కూర్చోవడం, నిల్చోవడం తదితర కారణాల వల్ల వెన్నుపూసలోని ఎముకలు పక్కకు కొంచంగా జరిగి నరాల మీద ఒత్తిడి పడి నొప్పులే కాకుండా అనేక రకాలైన అనారోగ్యాలను చూస్తున్నాం. మైగ్రేన్, తలనొప్పి, గ్యాస్ సమస్యలు, మెటబాలిక్, డిజార్డర్, దీర్ఘకాలిక కిడ్నీ, లివర్ సమస్యలు, ఇరిటబుల్ టోవల్ సిండ్రోమ్, మలబద్ధకం, పాలీసిస్టిక్ ఒవరేయిన్ డిసీజ్, నెలసరి సమస్యలు ఇలాంటి రుగ్మతలన్నింటిలో ఆయా అవయవాలకు అనుసంధానించి ఉన్న నాడీ వ్యవస్థ పనితీరును పునరుద్ధరించడంలో కైరోప్రాక్టిక్ అప్రోచ్ ఉన్నంతలో కచ్చితంగా ఉపయోగపడుతుంది. నాడీ వ్యవస్థ సరిగ్గా పని చేసినప్పుడు శరీరం స్వయంగా స్వస్థత పొందగలదని ప్రాథమికంగా చెప్పబడింది.



ఎవరిలో చెయ్యకూడదు?

వయస్సు పైబడిన వారిలో ఎముకల సాంధ్రత లోపాలు ఉండడం సహజం. అలాగే మోనోపాజ్ అయిన మహిళల్లో హార్మోన్‌ల సమతుల్యతా లోపాల వల్ల ఎముకల ఆస్థియోఫొరోసిస్ వల్ల ధృడత్వం తగ్గడానికి అవకాశం ఉంది. వారితోపాటు ప్రెగ్నెన్సీలో ఉన్న మహిళలు వెన్నుముక ఆపరేషన్‌లు చేయంచుకొని లోపల లోహపు ఫిక్సేషన్‌లు కలిగి ఉన్న వారికి జాగ్రత్తలు వహిస్తారు. కీళ్లలో, ఎముకల్లో కేన్సర్ లేదా ఇతర ఇన్‌ఫెక్షన్ ఉన్నవారికి ఈ వైద్యం అందించరు.

కైరోప్రాక్టిక్ ఎలా చేస్తారు?

ముందుగా సర్టిఫైడ్ కైరోప్రాక్టిక్ అయిన వారు మీ పూర్తి వెన్నుపూస ఎక్స్-రే ని చూసి దానిలో వెన్నుముకల సబ్లక్సేషన్‌లని గుర్తిస్తారు. తర్వాత మైక్రోస్కోప్ ద్వారా స్పైనల్ మిస్ ఎలైన్‌మెంట్స్‌ని అర్థం చేసుకుంటారు. ఆ తర్వాత స్పైనల్ ఎడ్జెస్టర్ అనే పరికరంతో, డ్రాప్ టేబుల్ మీద హెచ్‌విఎల్‌ఎ (హై వెలాసిటీ లో యాంప్లిట్యూడ్) త్రస్ట్ పద్ధతుల్లో జాయింట్స్, స్పైన్ మొబిలైజేషన్ లేక మానిప్యులేషన్స్ చేయడం ద్వారా వెన్నుముకలు వాటి యథాస్థానాలనికి చేర్చి నాడీ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఈ పద్ధతులు అవలంబించిన తర్వాత పోస్చర్ కరెక్షన్ వ్యాయామాలు, ఎర్గానామిక్ సలహాలు అందిస్తారు.

సత్యం ఏంటంటే?

యూట్యూబ్ వీడియోల్లో చూసినట్లుగా ఒక్కసారి వెన్నుముకను సరిచేయగానే నొప్పిలో ఉపశమనం కొంత వరకు లభిస్తుందేగాని పూర్తిగా సమస్య పారిపోయినట్లు కాదు. సమస్య తీవ్రతను బట్టి 10-15 సార్లు చికిత్స అవసరం అవుతుంది. వారానికి ఒకటి లేదా రెండుసార్లు మాత్రమే చికిత్స అందిస్తూ మధ్య సమయంలో నిర్దేశించిన వ్యాయామాలను క్రమం తప్పకుండా చేసినప్పుడు పూర్తి ఫలితం లభిస్తుంది.

ఉత్సాహభరితంగా భోగి సంబరాలు

డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో ఆటల పోటీలు

గుంటూరులో బహుమతులు అందజేస్తున్న నాయకులు

తాడేపల్లి సుందరయ్యనగర్‌లో ఆటలు ఆడుతున్న మహిళలు

ప్రజాశక్తి-గుంటూరు

సంక్రాంతి సందర్భంగా స్థానిక పాతగుంటూరు శ్రామిక నగర్‌లో ఐద్వా, డివైఎఫ్ఐ సంయుక్త ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, లెమన్ అండ్ స్పూన్, నృత్య పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా గుంటూరు జిల్లా కార్యదర్శి ఎల్.అరుణ, యువజన సంఘం నాయకులు ఎస్.కార్తీక్, మహిళా సంఘం నాయకులు కృష్ణకుమారి పాల్గొన్నారు.

తాడేపల్లి: సంక్రాంతి సందర్భంగా తాడేపల్లి సుందరయ్యనగర్‌లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి. శనివారం లెమన్ స్పూన్, టగ్ ఆఫ్ వార్, స్లో సైక్లింగ్, కప్పగంతులు తదితర పది రకాల ఆటల పోటీలను లీలా సుందరయ్య కళా వేదిక ప్రాంగణంలో జరిగాయి. ఆటలో పోటీల్లో పెద్దఎత్తున బాలబాలికలతో పాటు పెద్దలు కూడా పాల్గొన్నారు. మహిళలకు ప్రత్యేకంగా స్టార్ మహిళ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. నిర్వాహకులు కొట్టే కరుణాకర్‌రావు, కె.గడ్డన్న, ప్రభాకర్‌రావు, కొండబాబు, ఎల్.సత్యం, ప్రజాశక్తి నాగరాజు, వలి, ఎస్కె బాషా,బి.లక్ష్మణరెడ్డి, పి.రామచంద్రరావు, సలీం, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు బహుమతుల ప్రదానోత్సవం

సంక్రాంతి ఆటల పోటీలు ముగింపు సందర్భంగా ఆదివారం సాయంత్రం లీలా సుందరయ్య కళా వేదికపై బహుమతి ప్రదానోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా బహిరంగ సభ నిర్వహించడంతో పాటు విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని చెప్పారు.

ప్రజాశక్తి, పెదనందిపాడు: ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో పాలపర్రు గ్రామంలో బాలబాలికలకు సంక్రాంతి ఆటలపోటీలు నిర్వహించారు. పరుగు పందెం, నడక పందెం, మోకులాగుట(టగ్గాఫ్‌వార్) , మ్యూజికల్ చైర్, ముగ్గుల పోటీలు విభాగాలలో బాల, బాలికలకు విడివిడిగా జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు పిడి.ప్రవీణ్ పర్యవేక్షణలో జరిగాయి. విజేతలకు బహుమతులను ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎ. యశ్వంత్, డివైఎఫ్ఐ.పూర్వ డివిజన్ కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, రైతు సంఘం మండల నాయకులు ముద్దన వెంకటేశ్వర్లు, జంపని రామారావు, సుధా కిరణ్‌లు అందించారు. రమేష్‌బాబు మాట్లాడుతూ గత 45 ఏళ్లుగా పాలపర్రులో సంక్రాంతి ఆటలపోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆటలు కులమతాలకు అతీతంగా, బాలబాలికలలో స్నేహభావం పెపొందించేందుకు, పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు ఉపకరిస్తాయని అన్నారు. దేహదారుఢ్యాన్ని నెలకొల్పుతాయన్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులన్నారు. పెద్దలను, తల్లిదండ్రులను, గురువులను గౌరవించడం, పూజించడం నేర్చుకోవాలని బాలబాలికలను కోరారు. మంచి అలవాట్లు, నడవడిక, క్రమశిక్షణ బాలల భవిష్యత్ ఎదుగుదలకు ఉపయోగపడుతుందన్నారు.

మంగళగిరి రూరల్: మంగళగిరి మండలం నిడమర్రులో ఐద్వా, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ ఐ, సీఐటీయూ, ప్రజాశక్తి, కెవిపిస్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ఆటల పోటీలను శనివారం ప్రారంభించారు. వాలీబాల్, కబడ్డీ, చెస్, క్యారమ్స్, రన్నింగ్, లాంగ్ జంప్, కుండ కొట్టుట, ముగ్గుల పోటీలు, సైకిల్ స్లో, మ్యూజికల్ చైర్స్ వంటి పోటీలను నిర్వహించారు. రెండు రోజుల పాటు ఈ పోటీలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కే. వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ కే. ప్రకాష్ రావు, రైతు సంఘం నాయకులు గైరుబోయిన నాగేశ్వరావు, కట్టిపోక నాగేశ్వరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కుంపటి వీరయ్య, ప్రజాశక్తి బాధ్యులు ఎం సిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పెదకాకాని:సంక్రాంతి పండుగ సందర్భంగా పెదకాకాని సుందరయ్య కాలనీలో ఐద్వా, డివైఎఫ్ఐ, సిఐటియు ఆధ్వర్యంలో ఆటలు పోటీలు జరిగాయి. ముగ్గుల పోటీలు ,మ్యూజికల్ చైర్ ,లెమన్ స్పూను ఆటలు పోటీలు జరిగాయి. ఈ ఆటల్లో మహిళలు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షులు కే.పద్మ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ఐక్యతగా ఉండేందుకు ఈ ఆటల పోటీలు జరిగాయని గ్రామీణ ప్రాంతాల్లో అనేకమంది ఉత్సాహవంతులైన, మెరిట్ కలిగిన క్రీడాకారులు ఉన్నారని వీరందరినీ ప్రోత్సహిస్తే క్రీడల్లో ముందుకు వస్తారని తెలిపారు. ఐద్వా, డివైఎఫ్ఐ, సిఐటియు సంఘాలు గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు ఈ ఆటల పోటీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ఆనందాక మని అన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపునేని శివాజీ మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా ప్రతి ఏడాది సుందరయ్య కాలనీలో గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నేడు దేశంలో కులమతాలతో ఘర్షణలు సృష్టించి ప్రజల మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఇలాంటి శక్తులతో జాగ్రత్తగా ఉండి అందరూ ఐక్యంగా పోరాటం చేయాలని తెలిపారు. అందుకు ఈ క్రీడలు ఎంతో దోహాద పడతాయని తెలిపారు. ఆటల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధాన చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లాకార్యదర్శి ఈమని అప్పారావు, శివప్రసాద్ జె. రాజ్యలక్ష్మి ,బి.సాంబయ్య, కే. రాఘవయ్య పాల్గొన్నారు.

మంగళగిరి రూరల్:కాజా గ్రామంలో డివైఎఫ్ఐ మహిళా సంఘం (ఐద్వా)ల సంయుక్త ఆధ్వర్యంలో కామ్రేడ్ సింహాద్రి బసవ పున్నయ్య, అప్పికట్ల శ్రీనివాసరావు మాస్టర్‌ల స్మారక సంక్రాంతి ఆటల పోటీలు ఉత్సాహపూరిత వాతావరణంలో కొనసాగాయి. శనివారం కామ్రేడ్ ఆర్తుల సూర్యనారాయణ క్రీడా ప్రాంగణంలో షటిల్ ఉత్కంఠ భరితంగా జరిగింది.

తాడేపల్లి లెమన్‌స్పూన్ ఆటలు ఆడుతున్న చిన్నారులు

నిడమర్రులో క్రీడాకారులకు అభివాదం తెలుపుతున్న నాయకులు

నిడమర్రులో వాలీబాల్‌ఆడుతున్న క్రీడాకారులు

స్లో సైకిల్ పోటీల్లో చిన్నారులు రెట్టింపు ఉత్సాహంతో పాల్గొన్నారు. చెస్, వాలీబాల్, సాంస్కృతిక పోటీలలో బాల బాలికలు తమ ప్రతిభను చాటారు. ప్రేక్షకులు చిన్నారుల పోట ీసరలిని చూసి మంత్ర ముగ్ధులయ్యారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు బొమ్ము త్రికేష్ రెడ్డి, ఆర్ధల సాంబశివరావు, ఆది శేఖర్, బి. కోటేశ్వరి, అప్పికట్ల ప్రకాశరావు, కారుమూరు మాధవరెడ్డి, సింహాద్రి సుమ, ఆర్ధల శ్యామల జ్యోతి, అవుతు విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కాజాలో స్లోసైకిల్ ప్రారంభిస్తున్న నాయకులు

కాజాలో షటిల్ ఆడుతున్న మహిళలు

కాజాలో చెస్ ఆడుతున్న క్రీడాకారులు

పెదనందిపాడులో క్రీడాకారులతో నాయకులు

పెదకాకాని సభలో మాట్లాడుతున్న ఐద్వా జిల్లా అధ్యక్షులు కె. పద్మ

పెదకాకాని ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదాల్లో ఒకరు మృతి

ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి- మంగళగిరి రూరల్

మంగళగిరి మండలం నిడమర్రు రోడ్డులోని బైపాస్ ఫ్లై ఓవర్ వద్ద రెండు ధ్విచక్రవాహనాలు డీ కొని ఒకరు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం నిడమర్రు గ్రామానికి చెందిన మరియదాసు (48) ద్విచక్రవాహనం ఎదురుగా ముగ్గురు వ్యక్తులతో వస్తున్న మరో ద్విచక్రవాహనం రెండు ఢీ కొన్నాయి. ఘటనలో మరియదాసు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

ప్రజాశక్తి- మేడికొండూరు

రోడ్డుపై వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి రోడ్డు పక్కకు బోల్తా కొట్టిన సంఘటనలో ఇరువురికి గాయాలైన సంఘటన మండలంలోని కొర్రపాడు సమీపంలో శనివారం జరిగింది. పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం అనుపాలెంకు చెందిన మస్తాన్ తన మిత్రుడు సైదా ఇద్దరు కలసి కారులో విజయవాడ బయలు దేరారు. ఎదురుగా వస్తున్న వాహనాలు తప్పించజోయి కారు అదుపు తప్పింది. పక్కనే ఉన్న లంకలోకి దూసుకు పోయి పల్టీ కొట్టింది. ఈ ప్రమాద సంఘటనలో మస్తాన్, సైదా ఇద్దరికి గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం క్షతగాత్రులను 108 వాహనంలో ఆసుపత్రి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని కొత్తపేట బావి సెంటర్ సమీపంలో నాన్ డ్యూటీ (తెలంగాణా రాష్ట్రం) కు చెందిన మధ్యం ను ఎస్ఈబీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రాబడిన సమాచారం ప్రకారం నిఘా పెట్టిన ఎస్ఈబి పోలీసులు నేడు ఎస్సై మల్లిఖార్జునరావు ఆధ్వర్యంలో దాడి చేయగా కే కిరణ్ బాబు అనే వ్యక్తి నుంచి 30 మ్యాన్సోస్ ఫుల్ లను ఒక సుజీకీ వాహనం ను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు 21,900/- ఉంటుంది అని ఎస్సై మల్లిఖార్జునరావు తెలిపారు. ఈ దాడులో హెడ్ కానిస్టేబుల్స్ పద్మజ, రజని, పిసిలు శ్రీనివాసరావు, రమేష్ పాల్గొన్నారు.

ట్రాన్స్ జెండర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి -తెనాలి

వాహన చోదకులను ఇబ్బంది పెడుతున్న ట్రాన్స్ జెండర్స్ కు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు శనివారం వెల్లడించిన వివరాల ప్రకారం రూరల్ గ్రామం అంగలకుదురు శివారులో మెయిన్ రోడ్డు వద్ద కొందరు ట్రాన్స్ జెండర్ల వాహన చోదకులను అడ్డుకుని, ఇబ్బంది పెడుతున్నట్లు సమాచారం వచ్చిందన్నారు. ఆమేరకు ఘటనా స్థలాన్ని పరిశీలించి, ట్రాన్స్ జెండర్స్ ను గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు చెప్పారు. వాహన చోదకులను ఇబ్బందికి గురిచేసినా, వారితో ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా వారిపై చర్యలు తప్పని హెచ్చరించారు.

కాలేజీ భూమిలో నిర్మాణాలు చేపడితే చర్యలు

ప్రజాశక్తి- వినుకొండ

అంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూమిలో నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వినుకొండ తహశీల్దార్ కిరణ్ కుమార్ తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు శుక్రవారం డిగ్రీ కాలేజీ స్థలంలో అక్రమంగా రోడ్డు వేస్తుండడంతో కాలేజీ సిబ్బంది అడుకున్నారు. ప్రిన్సిపల్ అంజిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం తహశీల్దార్ కిరణ్ కుమార్, పట్టణ సీఐ అశోక్ బాబు, ఎస్ఐలు రాజ్యలక్ష్మి, చెన్నకేశవులు డిగ్రీ కాలేజీ స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. అక్రమంగా రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు కంకర చిప్పు, డస్ట్ వేయడాన్ని గుర్తించారు. గౌరవ హైకోర్టు స్టేటస్కో ప్రకారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూమిలో ఎటువంటి నిర్మాణాలు జరగరాదని తెలిపారు. అక్రమంగా రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాలేజీ భూమిలో జరుగుతున్న అక్రమ రోడ్డు నిర్మాణాలకు సంబంధించి ఉన్నతాధికాలకు నివేదిక సమర్పించడం జరుగుతుందని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న రవిబాబు

సబ్ ప్లాన్ చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలి

దళిత, గిరిజన, ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి-నరసరావుపేట

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కచ్చితంగా, శాశ్వతంగా అమలు చేయా లని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్డినెన్స్ తీసుకురావాలని దళిత ,గిరిజన, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావు పేట కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో శనివారం దళిత, గిరి జన, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మేడం ఆంజనేయులు అధ్యక్షత వహించారు. సమావేశంలో పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ బడ్జెట్‌లో దళిత, గిరిజనుల వాటాను వారి అభివృద్ధికే కేటాయించాలని అన్నారు. ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయ డంలో వైసిపి ప్రభుత్వం ఘోరంగా వైఫ ల్యం చెందిందని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత సబ్ ప్లాన్ నిధులను నవరత్నాలకు తరలిం చడం జరిగిందని, ఇది చట్ట వ్యతిరేకమని అన్నారు. తరలించిన, మిగిలిపోయిన నిధులను తిరిగి సబ్ ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆ విధంగా చేయటానికి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా అమలు చేయటానికి ఆర్డినెన్స్ ను తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే దశల వారీగా క్షేత్రస్థాయి నుండి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రవిబాబు, జిల్లా నాయకులు ఎం విల్సన్,ఏ సుందరయ్య, యు సుబ్బారావు, జై భీమ్ పార్టీ నియోజ కవర్గ నాయకులు గోదా జాన్ పాల్, మాల మహానాడు నాయకులు కూచిపూడి చంద్ర శేఖర్, అంబేద్కర్ ప్రజా సంఘం నాయ కులు దావులూరు కోటేశ్వరరావు, సిపిఐ నాయకులు రాజు, వెంకట్ రెడ్డి, నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అనుముల లక్ష్మీశ్వరరెడ్డి,సిఐటియు నాయకులు షేక్ సిలార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేటలోని డిఎస్ఎ స్టేడియం ఆవరణలో శనివారం సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహం జరిగాయి. వేడు కల్లో భాగంగా సాయం సంధ్య వేళ ప్రముఖ గాయని సునీత, గాయకులు దీపు లతో పాటుగా వర్ధమాన గాయకులు ఉర్రూ తలూగించే పాటలు పాడి వినిపించారు. తొలుత స్థానిక యువత చేసిన నృత్యాలు అలరించాయి. జబర్దస్త్ టీం నుంచి నాగిరెడ్డి బృందం చేసిన స్కిట్ లు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథులుగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు,నరసరావు పేట పార్ల మెంటు సభ్యుల లావు శ్రీకష్ణ దేవరాయలు, పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి, జిల్లా ఎస్.పి. రవిశంకర్ రెడ్డి, ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, డిఆర్ఓ వినాయకం లు హాజ రయ్యారు. డిఆర్‌డిఎ పిడి బాలు నాయక్, డిడిఒ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ప్రజలంతా సంతోషముతో గడపాలని మంత్రి అన్నారు.

జిఒ1 సబబు కాదు

- భోగి మంటల్లో జిఒ1 ప్రతుల దహనం
- జిఒ రద్దుకు అఖిలపక్షం, కార్మిక సంఘాల డిమాండ్

ప్రజాశక్తి-సత్తెనపల్లి

జిఒ 1 ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పల్నాడు జిల్లా వ్యాప్తంగా అఖిల పక్షం, వామపక్షాలు, కార్మిక సంఘాల ఆధ్వ ర్యంలో శనివారం ఆ జిఒ ప్రతులను భోగి మంటల్లో దహనం చేశారు.సత్తెనపల్లిలోని స్థానిక అం బేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన భోగి మంటల్లో ఈ జిఒ కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు, సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య, టిడిపి నాయకులు, పూజల వెంకట కోటయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞానరాజ్ పాల్, సిపిఐ నాయకులు నరిశేటి వేణుగోపాల్, బీఎస్పీ నాయకులు బొక్క సంగీతరావు, జనసేన పార్టీ నాయకులు కొమ్మిశెట్టి సాం బశివ రావు, జై భీమ్ భారత్ పార్టీ నాయ కులు జొన్నలగడ్డ విజయ్ కుమార్‌లు మాట్లా డుతూ నాడు స్వాతంత్ర్య ఉద్య మాన్ని అణచివేసేందుకు బ్రిటిష్ పాలకులు తీసు కొచ్చిన జిఒ1ను నేడు జగన్ ప్రభు త్వం ప్రజా ఉద్యమాలను అణచివేసేందుకు తీసుకొచ్చి అమలు చేయడం సబబు కాద న్నారు. ఈ జిఒను రద్దు చేయాలని డిమాం డ్ చేశారు. మంత్రి, స్థానిక ఎమ్మెల్యే అం బటి రాంబాబు, వైసిపి నాయకులు చలం చర్ల సాంబశివరావు చేస్తున్న అవినీతిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కూలి పనులకు వెళ్లి ప్రమాదవశాత్తు చనిపోయిన అనిల్‌కుమార్ కుటుం బానికి వచ్చిన ఐదు లక్షల రూపాయలు నష్టపరిహారంలో లం చం అడగటం సిగ్గు చేటని విమర్శించారు. ఎప్పటికైనా బాధిత కుటుం బానికి రావా ల్సిన రూ.5 లక్షల నష్ట పరిహారం చెక్కును పంపిణీ చేయాలని డిమాండ్ కార్య క్రమంలో సిపిఎం నాయకులు ధరణికోట విమల, గద్దె ఉమాశ్రీ, కట్టా శివ దుర్గారావు, జడ రాజశేఖర్, పెండ్యాల మహేష్, ధరణి కోట పుల్లారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ జానీ ఖాజావలి,సిపిఐ నాయకులు ఇర్మియా తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం కార్యాలయంలో...

స్థానిక సిపిఎం కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన భోగిమంటల్లో జిఒ1 ప్రతులను దగ్ధం చేశారు. ముఖ్య అతిథి సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం సుపరిపాలన చేసి ప్రజామోదం పొం దాలని, ఈ జిఒను వెం టనే ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి ధరణికోట విమల గుంటు పల్లి రజని, గద్దె ఉమాశ్రీ, అరుణ, పి.సూర్య ప్రకాష్ రావు, పి.మహేష్, కె.శివ దుర్గా రావు, గుంటుపల్లి బాలకృష్ణ, జె.రాజ్ కుమార్, పుల్లారావు ప్రసాద్‌రావు, ఎం. హరిపోతురాజు, డి. పుల్లారావు, నరేష్, డివెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **నరసరావు పేట:** ప్రజల, ప్రతిపక్షాల గొంతుకలను నొక్కి పట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పనికి రాని జిఒ నంబర్ 1 ప్రతులను అఖిలపక్షం ఆధ్వర్యంలో స్థానిక ఏంజెల్ టాకీస్ వద్ద గల ధర్నా చౌక్ వద్ద దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు కామినేని రామా రావు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక, పనికి రాని జిఒ లతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు డి.శివ కుమారి, సిలార్ మసూద్,టిడిపి నాయ కులు జి.శేఖర్, నరసింహారావు, సిపిఐ నాయకులు కె.రాంబాబు, జై భీమ్ భారత్ నాయకులు గోదా జాన్ పాల్, జనసేన నాయకులు అష్రుఫ్, ఎంఐఎం మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు సిలార్ మసూద్ ఆధ్వర్యంలో జిఒ 1 ప్రతులను భోగి మం టల్లో దగ్ధం చేశారు. మల్లయ్య యోహాన్, శ్రీను పాల్గొ న్నారు. **చిలకలూరిపేట:** రాష్ట్రంలో ప్రజా సామ్య హక్కులను హరించి వేస్తూ, నియం తృత్వ పాలన సాగు తోం దని అఖిలపక్ష రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు విమర్శించారు. స్థానిక ఎన్ఆర్టి సెం టర్‌లోని అంబేద్కర్ బొమ్మ దగ్గరలో జివో నంబర్ 1 ప్రతులను భోగిమంటల్లో దహ నం చేశారు. కార్యక్రమానికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, అఖిల పక్ష రాజకీయ, ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ ఎం.రాధాకృష్ణ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు, సిపిఐ ఏరియా కార్యదర్శి ఎన్. రామసుబ్బా యమ్మ, రామారావు, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ కరిముల్లా, రాష్ట్ర పార్టీ కార్య దర్శి ఐ.జగదీష్, తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి జరినా సుల్తానా, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు ప్రసన్నకుమార్, జనసేన నాయకులు టి. రాజారమేష్, నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రమణ్యం, లోక్‌సత్తా పార్టీ నాయకుడు ఎం.భాను ప్రసాద్, జనక్రాంతి పార్టీ అధ్యక్షుడు షేక్ గౌస్, సీమాంధ్ర సాధన సమితి నాయ కులు షేక్ అల్లాబక్షు పాల్గొన్నారు. ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో భోగి మం టల్లో జిఒ 1 ప్రతులను దహనం చేశారు. స్థానిక పండరీపురం 2వ లైన్ లోని ప్రజా సంఘాల కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఐద్వా కార్యదర్శి పి.భారతి మాట్లాడారు. రత్న, రావమ్మా, రామ సుబ్బ య్య, ఎం.విల్సన్, పేరుబోయిన వెంక టేశ్వర్లు పాల్గొన్నారు.స్థానిక తూర్పు మాల పల్లిలోని పిల్ల అంకమ్మ చౌక్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో జిఒ 1 ప్రతుల ను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. సిఐటియు మండల కోశాధికారి ఎస్. బాబు జేమ్స్, ఉదయ్, మహిళలు పాల్గొన్నారు. **పిడుగురాళ్ల:** పట్టణంలోని మాచర్ల బస్టాండ్ సెంటర్‌లో ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో భోగిమంటల్లో జిఒ 1 ప్రతు లను రైతు సంఘం నాయకులు దగ్ధం చేశారు. పిల్లుట్ల రోడ్ లోని షాదీ ఖానా సెంటర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో మున్సి పల్ కార్మికులు,రిక్షా ఆటో కార్మికులు ఆ జిఒ ప్రతులను దగ్ధం చేశారు. సిఐటియు మండల కార్యదర్శి టి. శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు జి. కోటేశ్వరరావు, డి.వెంకటేశ్వర్లు, కె.నాగేశ్వర్‌రెడ్డి, జి.పూర్ణయ్య, పాపారావు,ఏపూరి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వర్కర్లు కె.మేరమ్మ, ఎ.శ్రీనివాసరావు, రిక్షా కార్మికులు షేక్ బాబు, డి.వెంకయ్య, కత్తిబాబు పాల్గొన్నారు. **వినుకొండ:** రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా తీసుకొచ్చిన జిఒ 1ను రద్దు చేయా ల్సిందేనని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ డిమాండ్ చేశారు. అఖిలపక్షం, ప్రజాసంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక శివయ్య స్తూపం సెంటర్‌లో శనివారం ఉదయం ఐదు గంటలకు భోగిమంటల్లో ఈ జిఒ ప్రతు లను దహనం చేశారు.సిపిఎం నాయకులు బొంకూరి వెంకటేశ్వర్లు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాములు,కాంగ్రెస్ నాయకులు ఆర్కే నాయుడు, టిడిపి నాయకులు షేక్ జానీ, జనసేన జిల్లా నాయకులు నిశంకర శ్రీనివాసరావు మాట్లాడారు. సిపిఎం, సిపిఐ, టిడిపి, కాంగ్రెస్, జనసేన పార్టీల ప్రజా సంఘాల నాయకులు ఎ.పవన్ కుమార్, షేక్ మస్తాన్, సాంబయ్య, రమ ణయ్య, మాల మహానాడు, ఎమ్మార్పీఎస్ నాయ కులు దుగ్గిపోగు విజయ్, మల్లి కార్జున, వెంకటప్పయ్య, ముని వెంక టేశ్వర్లు, రం జాన్ బి, శివాజీ, చిరంజీవి, ఎస్.వెంక టేశ్వర్లు, శ్రీనివాస్ పాల్గొన్నారు. మండలం లోని వితంరాజుపల్లిలో సిపిఎం శాఖ ఆధ్వ ర్యంలో జిఒ1 ప్రతులను దగ్ధం చేశారు. చీకటి జిఒ1ను వెంటనే రద్దు చేయాలని సిపిఎం నాయకులు హనుమంత్ రెడ్డి డిమాండ్ చేశారు. **అమరావతి:** స్థానిక జెండా సెం టర్‌లో జీవో నెం బర్ వన్ ప్రతులను ప్రజా సంఘాల నాయ కులు దగ్ధం చేశారు. బి.సూరిబాబు, సయ్యద్ మోదిన్ వలి, సుబ్రమణ్యం, నాని, షేక్ కరీం, నాగుల్ మీరా, టి. సుబ్బారావు, ఎన్. రాంబాబు పాల్గొన్నారు.**ముప్పాళ్ల** : సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిఒ నెం.1 ప్రతులను దగ్ధం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గుంటుపల్లి బాలకృష్ణ, కందిమళ్ళ సాంబశివరావు,మార్పుల వెం కటరెడ్డి,గారా జాలయ్య,పఠాన్ సైదాఖాన్, నూకారపు సాంబశివరావు, తొరటి అమర లింగేశ్వరరావు, పాల్గొన్నారు.

వినుకొండలో అఖిలపక్షం ఆధ్వర్యంలో జీవోలుదహనం

అమరావతిలో..

వితంరాజుపల్లిలో..

సత్తెనపల్లిలో అఖిలపక్షం ఆధ్వర్యంలో దహనం చేస్తున్న జిఒ 1 ప్రతులు

సత్తెనపల్లిలోని సిపిఎం కార్యాలయంలో..

నరసరావుపేటలో అఖిలపక్షం ఆధ్వర్యంలో..

నరసరావుపేటలో జిఒ ప్రతులు దహనం చేస్తున్న మున్సిపల్ కార్మికులు

చిలకలూరిపేటలో అఖిలపక్షం, ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో..

పిడుగురాళ్లలో ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో..

ముప్పాళ్లలో..

భోగి మంటల్లో జీవో ప్రతులు

జీవో 1ని రద్దు చేయాలని నాయకులు డిమాండ్

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం బహిరంగ ప్రదేశాల్లో సభలు, సమావేశాలు నిర్వహించటాన్ని నిషేధిస్తూ విడుదల చేసిన జిఒ 1పై నిరసనలు వెల్లువెత్తాయి. సిపియం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా గుంటూరు జిల్లాలో ప్రజాసంఘాలు, సిపిఎం ఆధ్వర్యంలో జీవో కాపీలు దహనం చేశారు. జీవో1ని రద్దు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.

మంగళగిరిలో

గుంటూరు సిపిఎం కార్యాలయం వద్ద మాట్లాడుతున్న పాశం రామారావు

గుంటూరు నగరంలో పలు కాలనీల్లో పండుగ సందర్భంగా భోగిమంటల్లో జిఒ నెం 1ని దగ్ధం చేశారు. స్థానిక బ్రాడీపేటలోని సిపియం జిల్లా కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పాశం రామారావు, పలువురు జిల్లా నాయకులు పాల్గొని జిఒ ప్రతుల్ని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలపై అప్రజాస్వామికంగా నిర్బంధం పెంచే జిఒ 1ని ఉపసంహరించుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కందుకూరు, గుంటూరులో జరిగిన తొక్కిసలాటను ఆధారం చేసుకొని ప్రభుత్వం అప్రజాస్వామికంగా ఈ ఉత్తర్వులు విడుదల చేసిందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధమన్నారు. ప్రధానంగా వామపక్షాలు, ప్రజా సంఘాల నోరు నొక్కటానికే ఈ జిఒ తెచ్చారని విమర్శించారు. కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఎ.చిష్టీ, నాయకులు బైరగాని శ్రీనివాసరావు, ప్రజా సంఘాల నాయకులు వై.కృష్ణకాంత్, రూపస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక 41వ వార్డు పరిధిలోని పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లో సిపియం శాఖ ఆధ్వర్యంలో జిఒ ప్రతుల్ని దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటీ సభ్యులు బి.లక్ష్మణరావు, స్థానిక శాఖ కార్యదర్శి కె.ఆంజనేయులు, సభ్యులు ఎస్.పద్మనాభుడు, జి.లూదర్‌పాల్, పి.ఆదిబాబు, నాయుడు పద్మ, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.స్థానిక ఇన్నర్ రింగ్ రోడ్డులోని ప్రగతి నగర్‌లో సిఐటియు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిఒ 1 ప్రతుల్ని దగ్ధం చేసి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, సిఐటియు నాయకులు కె.శ్రీనివాసరావు, బి.ముత్యాలరావు, జి.బాబు, ఆర్.వెంకటేశ్వరరావు, జి.మరియదాసు, యువజన సంఘం నాయకులు పవన్‌కుమార్ కె.వంశీ, తదితరులు పాల్గొన్నారు. పాతగుంటూరులో పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో జిఒ ప్రతుల్ని దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం, సిపిఐ, టిడిపి, జనసేన నాయకులు, పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటీ సభ్యురాలు లక్కా అరుణ, స్థానిక శాఖ కార్యదర్శి కార్తీక్, సిపిఐ 8వ డివిజన్ కట్టా శ్రీను, టిడిపి 8వ డివిజన్ అధ్యక్షులు జశ్వంత్, జనసేన మూడవ డివిజన్ అధ్యక్షులు మాదాసు శేఖర్, సిపియం నాయకులు చింత ల శ్రీను, టి.శ్రీనివాసరావు, అజయ్‌బాబు తదితరుల పాల్గొన్నారు. అలాగే ఆంధ్రా బ్యాంకు రోడ్డులో, వినోభ నగర్‌లో సిపియం ఆధ్వర్యంలో జిఒ ప్రతుల్ని దగ్ధం చేశారు. బాలాజీ నగర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో జిఒ ప్రతుల్ని దగ్ధం చేసిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, సుధీర్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఫిరంగిపురం : ఫిరంగిపురం మండలం తక్కెళ్ళపాడు గ్రామ శాఖ ఆధ్వర్యంలో జీవో ప్రతులను నాయకులు మార్పుల వెంగళరెడ్డి, పొనుగుపాడులో సిపిఎం మండల కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి రైతులు , యువకులు దహనం చేశారు.

తెనాలి : స్థానిక మునిసిపల్ పురవేదిక వద్ద భోగి మంటలలో జీవో ప్రతులను కాల్చివేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ములకా శివసాంబిరెడ్డి, సిఐటియు కార్యదర్శి షేక్ హుస్సేన్ వలి ఎం సాంబశివరావు, షేక్ తాజుద్దీన్, ఏ సాంబశివరావు, నిమ్మల హరి, ఏ పోతురాజు, జి ఆంజనేయులు, బి శ్రీనివాసరావు, టీ పాములు పాల్గొన్నారు.

తాడేపల్లి : మున్సిపల్ కార్యాలయం, నులకపేట, ప్రకాష్‌నగర్, ఉండవల్లి ప్రాంతాల్లో భోగి మంటల్లో జివో 1ను దగ్ధం చేసి తమ నిరసన తెలిపారు. మున్సిపల్ కార్యాలయం దగ్గర సుందరయ్య సాంస్కృతిక సేవా సమితి కన్వీనర్ గాదె సుబ్బారెడ్డి, కొత్తూరులో దొంతిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాస్‌కుమారి, నులకపేట, ప్రకాష్ నగర్ సెంటర్లలో బూరుగ వెంకటేశ్వర్లు, వి.దుర్గారావు, బి. దశరథరామిరెడ్డి, నులకపేటలో ఎ.శవిరిబర్తులోం, ఏసయ్య, ఉండవల్లిలో వి.వెంకటేశ్వరరావు, ఈమని రామారావు తదితరులు పాల్గొన్నారు. టిడిపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణాధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, ఎం.గోపాలరావు జివో 1 ప్రతులను భోగి మంటల్లో దహనం చేశారు.

మంగళగిరి : పట్నంలోని మూడవ వార్డులో సిపిఎం, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జీవో కాపీలను దగ్ధం చేశారు. భోగి మంటలు వేసి కాపీలను తగనం చేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు ఎస్ వెంకటేష్, డివైఎఫ్ఐ నాయకులు ఎస్ గణేష్, ఎస్ చైతన్య, ఎస్ బాలాజీ, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజేశ్వరి పాల్గొన్నారు.

పెదకాకాని : మండల కేంద్రమైన పెదకాకానిలోని సుందరయ్య నగర్ లో సిఐటియు ఆధ్వర్యంలోజీవో కాపీలు దహనం చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్ శివాజీ, వ నాయకులు బి సాంబయ్య, ఏ నాగేశ్వరావు, జి రాజ్యలక్ష్మి, ఎం శివ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మంగళగిరి రూరల్ : మంగళగిరి మండలం కాజా గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో గ్రామంలో 3 చోట్ల శనివారం జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని భోగిమంటల్లో జీవో కాఫీ దగ్ధం చేశారు. కాజా, వెంకటరెడ్డి పాలెం, సుందరయ్య నగర్లలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి. కోటేశ్వరి, అప్పికట్ల ప్రకాశరావు, సుమ, శ్రీనివాస రెడ్డి, అమర్, ఈశ్వరమ్మ, గాదె సంజయ్ మిత్ర పాల్గొన్నారు.

నిడమర్రులో : సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిడమర్రులో జీవో ప్రతులు దహనం చేశారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం భాగ్యరాజు, నాయకులు ఎం. ప్రసన్న, సుబ్రహ్మణ్యం, శ్రీనివాస రావు పాల్గొన్నారు.

పెదనందిపాడు రూరల్ : మండలం లోని పాలపర్రు లైబ్రరీ సెంటర్ వద్ద భోగి మంటలలో పెదనందిపాడు మండల సిపిఎం కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు ఆధ్వర్యంలో జీవో కాపి దహనంచేశారు. కార్యక్రమంలో నాయకులు జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, నార్నె హనుమంతరావు, శ్రీను, తేళ్ళ సుబ్బారావు, కోటేశ్వరరావు, హుస్సేన్ , ప్రభాకర్, కుమార్, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

నిడమర్రులో

పాతగుంటూరులో

గుంటూరు సుందరయ్య నగర్‌లో ప్రతులు దహనం

మంగళగిరి మండలం కాజలో

పెదకాకానిలో

పెదనందిపాడులో

పొనుగుపాడులో

తెనాలిలో

తాడేపల్లిలో

రాజధాని ప్రాంతం తుళ్లూరులో టిడ్కో ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతున్న పాశం రామారావు

టిడ్కో గృహాల అప్పగింతలో కాలయాపన తగదు

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

తుళ్లూరులో గృహ సముదాయాలను పరిశీలించిన సిపిఎం ప్రతినిధి బృందం

ప్రజాశక్తి - తుళ్లూరు

సొంతింటి కల నెరవేరుతుందన్న ఆశతో అప్పులు చేసి లబ్ధిదారుని వాటాగా రూ లక్ష, రూ. 50వేలు చొప్పున చెల్లించి నాలుగేళ్లయినా ప్రభుత్వం పేదలకు టిడ్కో ఇళ్ల అప్పగించకుండా కాలయాపన చేయడం దారుణమని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. ఈ నెల 7 వ తేదీ నుంచి 20 వరకు పట్టణాలు, గ్రామాల్లో ఉన్న టిడ్కో గృహాల సమస్యలను సిపిఎం అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పరిశీ లించడం జరుగుతోందని చెప్పారు. దానిలో భాగంగా రాజధానిలోని తుళ్లూరులో టిడ్కో గృహ సముదాయాలను పరిశీలించడం జరిగిందని చెప్పారు. టిడ్కో ఇళ్ల వద్ద మౌలిక సదుపాయాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దసరా, దీపావళి, కొత్త సంవత్సరం, సంక్రాంతి అంటూ ఇల్లు అప్పగించకుండా వాయిదాలు వేయడం ప్రభుత్వానికి తగదన్నారు. ఇళ్ల అద్దెలు చెల్లించలేక పేదలు లబోదిబో మంటున్నారని, ఇల్లు ఇవ్వకపోగా,ఆ ఇళ్లపై బ్యాంకుల్లో వడ్డీ పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజధానిలో టిడ్కో ఇళ్ల లబ్ధిదారుల రోదన అరణ్య రోదనగా ఉందని అన్నారు. ప్రభుత్వం స్పందించి రాజధాని గ్రామాల్లో నిర్మించిన 5024 టిడ్కో ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. 90శాతం పూర్తయిన ఇళ్ళ వద్ద తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, రోడ్ల లాంటి మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తోందని అన్నారు. రకరకాల సాకులతో లబ్ధిదారులకు ఇళ్ల అప్పగించకుండా కాలయాపన చేయడం వలన ప్రభుత్వంపై పేదల్లో ఆగ్రహం పెరుగుతుందన్న సత్యాన్ని గ్రహించాల న్నారు. ప్రభుత్వం లబ్ధిదారులకు ఇల్లు వెంటనే అప్పగించకపోతే లబ్ధిదారులే వారి ఇళ్లను స్వాధీనం చేసుకొనే పరిస్థితి వస్తుందని అన్నారు. ఇంకో వైపు రకరకాల కారణాలు చూపించి పేదలకు ఇస్తున్న సంక్షేమ పథకాల్లో కోత విధిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.పేదలకు ఇల్లు అప్పగించకుండా,ఇస్తున్న సంక్షేమ పథకాల్లో కోత విధిస్తూ పేదల కడుపులు కాల్చడమే సంక్షేమ రాజ్యమా.. అని ప్రశ్నించారు. జగనన్న ఇళ్ళ నిర్మాణానికి రూ లక్ష 80 వేలు సరిపోవని, రూ.5 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి మాట్లాడుతూ సంవత్సరాలు గడుస్తున్న లబ్ధిదారులకు అప్పగించకపోవడంతో ఇళ్లు పాడైపోతున్నాయని అన్నారు. నిర్మాణం పూర్తయిన ఇల్లు వెంటనే లబ్ధిదారులకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, నాయకులు కుంభా వెంకటేశ్వర్లు, షేక్ జానీ,రాములు పాల్గొన్నారు.

అర్హులమైనా ఇళ్లు రాలేదు

ప్రజాశక్తి - మంగళగిరి

పట్నంలోని 24, 25 వార్డుల్లో శనివారం సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై సర్వే నిర్వహించారు. పలువురు పేదలు తమ సమస్యలను విన్నవించారు. జగనన్న గృహాలు పేదలుగా ఉండి దరఖాస్తు చేసుకున్నప్పటికీ, ఆనాటి కౌన్సిలర్లకు డబ్బులు ఇవ్వలేదని వంకతో తమకు ఇల్లు రాలేదని వాపోయారు. ఈ విధంగా 50 మందికి ఇల్లు రాలేదని తెలిపారు. పెన్షన్, రేషన్ కార్డులు ఇటీవల రద్దు చేయడం జరిగింది అని తెలిపారు. కొత్తగా పెన్షన్లకు, రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ మంజూరు చేయడం లేదని తెలిపారు. ఇళ్ల స్థలాలు మంజూరైనట్లుగా కాగితం ఒకటి జగన్ పేరుతో ఒకటి ఇచ్చారని రెండు సంవత్సరాలైనా ఇంతవరకు స్థలం ఇవ్వలేదని వాపోయారు. సర్వే బృందంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, పట్టణ నాయకులు ఎం చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మంత్రి సంక్రాంతి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఎన్‌ఆర్‌టిసెంటర్‌లోని కార్యాలయంలో శనివారం ఆమె మాట్లాడారు. ప్రజలు సుఖ , సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ప్రతి తెలుగు లోగిలికి సంతోషంతో నిండాలి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు శనివారం నాడు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. స్థానిక పండరీపురంలో తన నివాసంలో ఆయన ఈ సంద ర్భంగా మాట్లాడుతూ తెలుగు లోగిళ్లు.. సంక్రాంతి కళతో శోభాయ మానంగా మారాయన్నారు. భోగి మంట లతో వేడుకలు రంగరంగ వైభవంగా జరిగాయన్నారు. గత ఏడాది మిగిల్చిన చీకట్లు, ఇక్కట్లు తొలగిపోయి ప్రతి తెలుగు లోగిలికి సంతోషంతో కూడిన క్రాంతి సంక్ర మించాలని, ప్రజలంతా ఆనందకరమైన జీవితాన్ని అను భవించాలని ఆకాంక్షించారు.

పన్ను పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రవాణా రంగంపై త్రై మాసిక పన్ను పెంపు నిర్ణయాన్ని తక్షమే ఉప సంహ రించు కోవాలని సిఐటియు జిల్లా ఉ పాధ్యక్షులు పేరుబోయిన వెంకటేశ్వ ర్లు శనివారం అన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రవాణా రంగానికి సంబంధించిన పలు వ్యతిరేక నిర్ణ యాలు తీసుకుందన్నారు. ప్రస్తుతం పదివేల నాలుగు వందలుగా ఉన్న ప్రేమ పై 25 శాతం అదనముగా చెల్లించడం అంటే ప్రస్తుతమున్న పరిస్థితుల్లో ఎట్లా సాధ్యమన్నారు. పెట్రోలు, డీజిల్ ధరలతో పాటుగా లారీలు గుడి భాగాల రేట్లు కూడా విపరీతంగా పెరిగిపోయా యన్నారు. దానికి అనుగుణంగా బాడుగలు పెరగకపోవటంతో యజమానులు ఇప్పటికే బెలెత్తిపోతు న్నారన్నారు. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా పెనాల్టీలు, గ్రీన్ టాక్స్, చలానాలు, భారీ అపరాధ రుసుములు, తదితర వాటి ద్వారా వేల కోట్ల రూపాయలు ట్రాన్స్పోర్ట్ రంగంపై భారం మోపుతుందన్నారు. ఇది చాలదన్నట్లుగా ఉన్న త్రైమాసిక పన్నును 25% వరకు పెంచడంతో లారీలు యజమానులు బంబేలు ఎత్తు తున్నారు. దానికి తోడు పన్నులు, టోల్ గేటు రుసుములు తదితరవి కట్టలేక వాహనాలు అమ్ము కోవాల్సిన దుస్థితి దాపురిం చిందన్నారు. దీంతో రవాణా రంగం పూర్తిగా దివాలా తీసే ప్రమాదం ఉంద న్నారు. ఇదే జరిగితే ఎంతో మంది డ్రైవర్లు రోడ్డున పడతారన్నా రు. కాబట్టి రవాణా రంగంపై అదనం గా విధించిన రుసుమును వెంటనే ఉ పసంహరించు కోవాలని, రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేస్తున్న పనులను వెంటనే తీసివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

కమ్ముకున్న పొగమంచు.. వణికిస్తున్న చలి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణములో మును పెన్నడూ లేని విధంగా చలి, చలి గాలులు వీస్తున్నాయి. ఉదయం కనీసం 8:30, 9:00 గంటల వరకూ పొగమంచు,చలిగాలులు వీస్తున్నాయి. సాయంత్రం నాలు గున్నర ఐదు గంట ల నుంచే మరల చలి గాలులు వీస్తు న్నాయి. దీంతో పట్టణ ప్రజలు బయటకు రావాలంటే నే కొద్ది పాటిగా జంకుతున్నారు. ఈ చలి గాలుల వల్ల ప్రజలు జలు బు ,తుమ్ములు లాంటివి సంభ విస్తున్నాయి. చిన్న పిల్లల వి షయంలో తల్లులు చాలా జాగ్ర త్తలు వహిం చాలని మరి మరి డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. చిరు వ్యాపారస్తులు బండ్ల పై శన క్కాయ పప్పులు అమ్ముకునే వారు,వేరు శనగ కా యలు అమ్ముకునే వారు తమ వ్యాపారాలు తగ్గిపోయాయని వాపోతున్నారు.

అట్టహాసంగా సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

క్రోసూరులో..

జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు గోపిరెడ్డిని సన్మానిస్తున్న మత్స్యకారులు

పల్నాడు జిల్లాలో సంక్రాంతి సంబ రాలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం నరసరావుపేట పట్టణంలోని బ్రహ్మానంద రెడ్డి కాంప్లెక్స్ ఆవరణలో జరిగిన భోగి మంటలు, వేడుక కార్యక్రమంలో సంప్ర దాయ బద్ధంగా పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని డీ.ఎస్.ఏ స్టేడియంలో జరుగుతున్న వేడుకలకు ముఖ్య అతి థులుగా కలెక్టర్, ఎమ్మెల్యే హాజరయ్యారు. కార్యక్రమ నిర్వహణ సమన్వయకర్త, డి.ఆర్.డి.ఏ పి.డి బాలు నాయక్, పలువురు జిల్లా అధికారులు అతిథులకు పూర్ణ కుం భం తో స్వాగతం పలికారు. అక్కడ నుండి మేళ తాళాలు, హరిదాసులు, సన్నాయి మేళాలు, కనక తప్పట్లతో ప్రజలతో కలిసి ఊరేగింపుగా స్టేడియంలో కలియ తిరి గారు. డిఆర్డిఎ విభాగం, మెప్మా, బొమ్మల కొలువులు, వైద్య ఆరోగ్యశాఖ, ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ తదితర శాఖలు స్టాళ్లను ప్రారంభించి తిలకించారు. జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించి, ఐసిడిఎస్ ప్రాజెక్టు ఏర్పాటు చేసిన చిన్నారులకు భోగి పండ్లు పోసే కార్యక్రమంలో పాలొన్నారు. కార్యక్రమంలో భాగంగా గంగిరెద్దుల ఆటలు, మహిళల కోలాటం, బొమ్మల కొలువు, స్టాల్స్ ఎగ్జిబిషన్ సందర్శించి, ప్రజల్లో ఉత్సాహం నింపారు.

కార్యక్రమంలో వంటలు పోటీలు, ముగ్గుల పోటీలు, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్ ఎగ్జిబిషన్ లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆయా శాఖల జిల్లా అధికారులు సంప్ర దాయ దుస్తులు వచ్చి, జిల్లా కలెక్టర్, నర్సాపేట నియోజకవర్గ శాసనసభ్యులకు స్వాగతం పలికారు. సంక్రాంతి సంబరాలు సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను చూపించు, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో జరుగుతున్న కార్యక్రమాలను వివరించారు. వేడుకలకు పెద్ద ఎత్తున ప్రజల తల్లి రావడం ఆనందంగా ఉందని, ఆనందోత్సాహాల మధ్య సంక్రాంతి పండగను జరుపు ౕకుంటున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ కుటుంబ సభ్యులు, జిల్లా రెవిన్యూ అధికారి వినాయకం, సం క్రాంతి సంబరాలు కార్యక్రమం నిర్వహణ సమన్వయకర్త బాలు నాయక్, ఉధ్యాన శాఖ అధికారి బి.జే.బెన్నీ, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి మురళి, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధి కారులు, ఆయా శాఖల అధికారులు, మహి ళలు, చిన్నారులు, ప్రజలు పాల్గొన్నారు. **వినుకొండ :** స్థానిక హనుమాన్ నగర్ లోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల పరిధిలోని 100 విద్యార్థిని విద్యార్థులకు సంక్రాంతి పండగను పురస్కరించుకొని బిసి యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు వేముల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యునైటెడ్ ఫ్రంట్ నరసరావుపేట పార్లమెంట్ అధ్యక్షులు అన్నెబోయిన నరేంద్ర , మహిళా నాయకులు పల్లపు లక్ష్మి లు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. విజయపురి సౌత్ లో స్థానికంగా భోగి పండుగను పలుచోట్ల ఘనంగా నిర్వహించుకున్నారు. పండుగ మూడు రోజులు బంధుమిత్రు లతో ఆనం దంగా గడుపుతారు. **రెంటచింతల:** ముగ్గు లతో మహిళలకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయని, ముగ్గుల్ని తీర్చిదిద్దడం ఒక కల మాత్రమే కాదని అందులో మహిళలకు పనికొచ్చే ఆరోగ్య సూత్రాలు దాగి ఉన్నా యని మాజీ జెడ్పిటిసి నవులూరి భాస్కర్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించు కొని మండలంలోని రెంటాల లో శనివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వ హించారు అనంతరం విజేతలకు బహు మతి ప్రధానం చేశారు.**క్రోసూరు:** క్రోసూరు మండలంలోని అన్ని గ్రామాలలో భోగి పండుగ మంటలు ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రధాన కూడళ్లలో భోగి మంటలు వేసి ఆ మంటలలో నీళ్లు కాగబెట్టి చిన్నారులకు స్నానం చేయించడం మంచిదని , క్రోసూరు లోని విద్యానగర్ వాసులు కుటుంబ సభ్యులతో భోగి మండల వద్ద ఆనంద ఆటల పాటలతో గడిపారు.

టిడిపి ఆధ్వర్యంలో

జీవో ఒకటి ప్రతులు దహనం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

'సైకో పాలన వద్దు ..సైకిల్ పాలన ముద్దు' అంటూ మాజీ శాసనసభ్యులు వై వి ఆంజనేయులు గుడిపూడి గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభివ ానులు,యువత,మహిళలు , చిన్నారులు ముక్త ఖంఠంతో నినదించారు. స సత్తెనపల్లి రూరల్ మండలం గుడిపూడి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే వైవీ ఆంజ నేయులు శనివారం భోగివేడుకల్లో పాల్గొ న్నారు.సైకో పాలన పోవాలంటూ భోగి మంటలు వేశారు. చీకటి జి.ఓ నెం.1 ప్రతులను భోగి మంటల్లో వేసి నిరసన వ్యక్తం చేశారు. **సత్తెనపల్లి టౌన్ :** పట్టణ టిడిపి ఆధ్వర్యంలో పార్టీ అధినేత ఆదేశాల మేరకు శనివారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన భోగి మంటల్లో జిఒ 1 ప్రతులను దగ్ధం చేశారు . ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు మన్నెం శివ నాగమల్లేశ్వరరావు మాట్లాడారు. **పెదకూర పాడు:** జీవో నెంబర్ ఒకటి ప్రజా స్వామ్యానికి విఘాతమని పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. శనివారం పెదకూరపాడులో జరిగిన భోగిమంటల్లో ఆయన జీవో నెంబర్ ఒకటి కాపీని దగ్ధం చేశారు. **వినుకొండ:** వైసిపి ప్రభుత్వం తీసుకు వచ్చిన చీకటి జీవో-1 ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భోగి పండుగ సందర్భంగా పార్టీ పిలుపుమేరకు వినుకొండ పట్టణ టిడిపి అధ్యక్షులు పివి సురేష్ బాబు అధ్యక్షతన స్థానిక శివయ్య స్తూపం సెంటర్ నందు భోగిమంటల్లో చీకటి జీవో-1 దగ్ధం చేశారు. **నూజెండ్ల:** నూజండ్ల మండల టిడిపి ఆధ్వర్యంలో అద్వర్యములో స్థానిక ఎన్టిఆర్ సెంటర్‌లో భోగిమంటలు వేశారు. జీవో నెంబర్ ఒకటి ప్రతులను దగ్ధం చేశారు. **పిడుగురాళ్ల :** పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బోగి మంటలల్లో జీవో నెంబర్ 1 కాపీలను తగల బెట్టారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్షాల గొంతు నొక్కే జీవోలను తీసకొని వస్తున్నారన్నారు. కానీ ప్రజలు మాత్రం ప్రతిపక్షాల వైపే ఉన్నారని, సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని వారు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు. **క్రోసూరు:** . క్రోసూరు మండలంలోని అన్ని గ్రామాలలో భోగి పండుగ మంటలు ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రధాన కూడళ్లలో భోగి మంటలు వేసి ఆ మంటలలో నీళ్లు కాగబెట్టి చిన్నారులకు స్నానం చేయించడం మంచిదని , క్రోసూరు లోని విద్యానగర్ వాసులు కుటుంబ సభ్యులతో భోగి మండల వద్ద ఆనంద ఆటల పాటలతో గడిపారు. ఊటుకూరు గ్రామంలో భోగి మంటల కార్యక్రమంలో ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ వన్ భోగి మంటల్లో వేసి కాల్చివేశారు. సిపిఎం పలనాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి రవిబాబు గ్రామ శాఖ కార్యదర్శి గంజిమాల మధుసూదన్ రావు నాయకుడు శాఖమూరి మోహన్రావు తెలుగుదేశం సీనియర్ నాయకులు వాసిరెడ్డి మల్లేశ్వరరావు బొల్లేపల్లి అక్కులు తదితరులు పాల్గొన్నారు**తాడేపల్లి రూరల్:** ప్రజా స్వామికంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ వన్ వెంటనే ఉపసంహరించు కోవాలని తెలుగుదేశం తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు అన్నారు. ఏంటీఎంసీ పరిధిలోని కుంచరపల్లిలో తెలుగుదేశం తాడేపల్లి మండల కార్యా లయం వద్ద భోగి పండుగను పురస్కరించుకొని జీవో నెంబర్ వన్ ప్రతులను భోగి మంటలలో, తెలుగుదేశం నాయకులతో కలిసి ఆయన దగ్ధం చేశారు. **తెనాలి:** అడుగడుగునా ప్రజలను అభద్రతాభావానికి, భయభ్రాం తులకు గురి చేస్తున్న వైసీపీ ప్రభుత్వ పోకడలకు ప్రజలు చరమగీతం పాడాలని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. భోగి సందర్భంగా స్థానిక శివాజీ చౌక్ లో ఆయన భోగి మంటలను ప్రారంభించారు. మం టలలో ప్రభుత్వం విడుదల చేసిన జీవో ఒకటి ప్రతిని దగ్ధం చేశారు. ఈ సంద ర్భంగా సైకో పాలన పోవాలి సైకిల్ పాలన రావాలి అంటూ నినాదాలు చేశారు. ఆలపాటి మాట్లాడుతూ వైసిపి పాలన అప్ప ప్రజాస్వామికంగా కొనసాగుతుందన్నారు ప్రభుత్వ తప్పొప్పులను ఎత్తి చూపిన వారి గొంతు నొక్కి ఎందుకు ఏకంగా జీవాలనే జారీ చేసే పరిస్థితికి ప్రభుత్వం దిగజారింది అన్నారు.

అందరికీ ఆమోదయోగ్యంగా అమరావతి రాజధాని

ప్రజాశక్తి - తుళ్లూరు

రాష్ట్రం లోని అన్ని ప్రాంతాలకు సమదూరంలో ఉన్న అమరావతి రాజధాని అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు.శనివారం రాజధాని ప్రాంతం తుళ్లూరు రైతు దీక్షా శిబిరంలో రైతులు, మహిళల నుద్దేశించి రామారావు మాట్లాడారు. రాష్ట్ర హితం కోసం రాజధాని నిర్మాణానికి 3,700 ఎకరాల భూములను త్యాగం చేసిన రైతులు ఉద్యమం ద్వారా ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని అన్నారు.మూడు రాజధానులు ప్రపంచంలో ఎక్కడా లేవని,ప్రభుత్వం మొండి వైఖరి వీడి రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగిస్తామని ఇప్పటికైనా స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.వెయ్యి రోజులకు పైగా ఉద్యమం చేస్తున్న రాజధాని రైతులు,మహిళలు, వ్యవసాయ కార్మికులు అభినందనీయులని అన్నారు.రైతుల ఉద్యమానికి సిపిఎం అండగా ఉంటుందని చెప్పారు. సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి మాట్లాడుతూ, ఎంతటి మొండి వారైనా ప్రజా ఉద్యమానికి తలొగ్గాల్చిందేనని, రైతుల ఉద్యమానికి ప్రభుత్వం దిగిరాక తప్పదన్నారు. కాగా రైతులు చేస్తున్న దీక్షలు శనివారంతో 1124వ రోజులకు చేరాయి. తుళ్లూరు, పెదపరిమి, వెలగపూడి, వెంకటపాలెం, మందడం, నెక్కల్లు తదితర

దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

గ్రామాల్లో దీక్షలు సాగాయి. అమరావతి వెలుగు కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తులు వెలిగించి జై అమరావతి, ఒకే రాష్ట్రం ఒకే రాజధానంటూ నినాదాలు చేశారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక బృందావన్‌గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి క్యాంపు కార్యాలయంళక్ష మకర సంక్రాంతి వేడుకలు శనివారం రాత్రి వైభవంగా జరిగాయి. సాంప్రదాయ బద్ధంగా వస్త్రాలు ధరించిన ప్రజా ప్రతినిధులు, నాయకులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. రంగవల్లులు, వాటిపై తీర్చిదిద్దిన గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, డూడూ బసవన్నలు, హరిదాసుల సంకీర్తనలు, భోగిమంటలు, భోగిపండ్లు, పిండివంటల ఘుమఘుమలతో పాటు పొట్టేళ్ళు, కోళ్ళ పందాలు, గాలిపటాలు, ఆటపాటలు, విందు

సాంప్రదయ దుస్తులతో ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, మాణిక్యవరప్రసాద్ , ఎమ్మెల్యే మద్దాలి గిరి

వినోదాలతో సంక్రాంతి సంబరం అంబరాన్నంటింది. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఉర్రూతలూగించాయి. కుల, మత, పార్టీలకు అతీతంగా జరిగిన ఈ వేడుకలకు ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో హాజరవడంతో స్థానికంగా సంక్రాంతి శోభ తాండవించింది. ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి, డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్యే మద్దాళి గిరి, డిసిసిబి ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, డిప్యూటీ మేయర్లు వనమా బాలవజ్రబాబు, షేక్ సజీల, గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాద్, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు, దివ్యాంగుల కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, గీతా మందిరం ఛైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ప్రాచీన సాంప్రదాయాలు కనుమరుగు కాకూడదు

ప్రజాశక్తి -దుగ్గిరాల: ప్రాచీన సాంప్రదాయాలు కనుమరుగు కాకూడదని, అదంరూ కలిసి సంక్రాంతి సంబరాలు నిర్వహించు కోవాలని విశ్రాంత ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ అన్నారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా గ్రామంలో దోస్త్ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ విదేశాల నుండి వచ్చి గ్రామీణ ప్రాంతంలో ప్రాచీన సాంప్రదాయాలు కనుమరుగు కాకుండా కాపాడుకోవటం ఎంతైనా అవసరం అన్నారు. ఆటల పోటీల్లో పాల్గొనటానికి వచ్చిన ఆటగాళ్లతో పరిచయం చేసుకొని గెలుపొందాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా గ్రామంలో స్వచ్ఛంద సేవా సంస్థ దోస్త్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న

జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడాకారులతో మాట్లాడుతున్న ఎన్. రమేష్

కార్యక్రమాలు నేటితో ముగిశాయి ఉదయం స్థానిక బోస్ బొమ్మ సెంటర్ వద్ద భోగిమంటల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అక్కడ నుండి ' కిలోమీటర్ల దూరం వరకు కాలినడకన డిగ్రీ కాలేజీకి కోలాటాలు సాంస్కృతిక కార్యక్రమాలతో చేరుకున్నారు. ఆటలు పోటీలు, ముగ్గుల పోటీలు వివిధ రకాల పోటీలు ఘనంగా నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మహిళలు, విద్యార్థులతో పాటు అనేకమంది ప్రముఖులు పాల్గొన్నారు. తెనాలికి చెందిన కుమార్ పంప్స్ అధినేత క్రొత్త సుబ్రమణ్యం, మంగళగిరి రాయల్ గ్యాస్ ఏజెన్సీస్ అధినేత నన్నపనేని నాగేశ్వరరావు, ఎన్ ఆర్ఐ జంపాల సుబ్బారావు, సిహెచ్ శ్రీనివాస్ కే.రవి కిరణ్, టి. రావ స్వామి, అనసూయ, క్రీడాకారిణి షేక్ సబీనా, వి. శ్రీ కష్ణ ప్రసాద్, జ్ వెంకట కృష్ణారావు, దోస్త్ సభ్యులు పాల్గొన్నారు.

డాక్టర్‌ప్రతూష సుబ్బారావును సత్కరిస్తున్న అసోసియేషన్ సభ్యులు

పోలీసు ఉద్యోగాలకు ప్రేరణ తరగతులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పోలీసు శాఖలో త్వరలో జరగనున్న ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకుని శిక్షణ పొందుతున్న పలువురు అభ్యర్థులకు స్థానిక బ్రాడీపేటలోని జివిఆర్ కోచింగ్ సెంటర్‌లో శనివారం ప్రేరణ తరగతులను ప్రముఖ సైకాలజిస్టు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు నిర్వహించారు. సుబ్బారావు మాట్లాడుతూ రాబోయే 7 రోజులు అభ్యర్థులకు ఎంతో కీలకం అన్నారు. ఏకాగ్రతతో ప్రతి అంశంపైన దృష్టి సారించాలని కోరారు. ఈ తక్కువ సమయంలో ఒక ప్రణాళిక బద్ధంగా క్రమ పద్ధతిలో చదివితేనే విజయం సులువు అవుతుందన్నారు. ప్రపంచంలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన వారిలో పేద, మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చిన వారే ఎక్కువగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఎఎస్ఐ మాణిక్యరావు, విప్పర్ల విజయభాస్కర్, కొరివి అనిల్ కుమార్, టి.వీరయ్య తదితరులు ప్రసంగించారు. అనంతరం ప్రత్యూష సుబ్బారావును వారు సన్మానించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి- పెదనందిపాడు: పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 1987-92 విద్యా సంవత్సరాలలో ఇంటర్మీడియట్ , బిఎస్‌సి చదివిన సైన్స్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సెక్రటరీ, కరస్పాండెంట్ లావు రత్తయ్య మాట్లాడుతూ ఇలాంటి ఆత్మీయ సమ్మేళనం వల్ల మానసిక ఉల్లాసం, స్నేహభావం పెరుగుతుందని, ఆరోగ్యంగా ఎక్కువకాలం జీవించడానికి దోహద పడుతుందని తెలిపారు. అనంతరం గురువులను ఘనంగా సన్మానించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగ క్షేమాలు తెలుసుకున్నారు. కళాశాల అధ్యక్షులు శ్రీ కాళహస్తి సత్యనారాయణ, సెక్రటరీ,కరస్పాండెంట్ లావు రత్తయ్య, ప్రిన్సిపాల్ జీ వీరరాఘవయ్య, ఫిజికల్ డైరెక్టర్ పాతూరి శ్రీనివాస్ అధ్యాపకులు

1987-92 విద్యా సంవత్సరాలలో చదివిన పూర్వ విద్యార్థులు

ఈశ్వరరావు, వెంకట్రావు, శ్రీధర్, ద్వారకమనిలను శాలువాలు, మొమెంటోలు, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం నిర్వాహకులు సిహెచ్ సత్యనారాయణ, ఎం. రవీంద్రబాబు, గేరా మోహనరావు, కె వెంకటరత్నం, ఎం.శ్రీనివాసరావు, సాబీర్, విజయలక్ష్మి, మాధవి, సమతలు పాల్గొన్నారు.

NOTICE

Global Agrigenetics

In order to make the indian farmers internationally competitive, Global Agrigenetics india Private Limited, brings to you the following 100% Water Soluble Mixture Fertilizers as per order dated 24.10.2015 issued by Ministry of Agriculture & Farmers welfare, Govt of india, New Delhi.

S.No.	Name of the Fertilizer	Total N(%)	Total P(%)	Total K(%)
1	18:46:00	18	46	00
2	00:52:34	00	52	34
3	12:61:00	12	61	00

Salient Features
1. 100% Water Soluble
2. Improves the quality and yield of the produce
3. Suitable to use through drip irrigation and foliar application

Packing: Available 100ml to 5lts.
Supply and sales of above grades will be done after 15 days

GLOBAL AGRIGENETICS INDIA PRIVATE LIMITED
(A Subsidiary of Nuziveedu Seeds Limited Regd office: D.No. 5-97-5, Subeej house, 6/12, Brodipet, GUNTUR-522 002, A.P India

ఎఫ్‌సిఐ 59వ వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి-తాడేపల్లి : ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) 59వ వ్యవస్థాపక దినోత్సవం తాడేపల్లిలోని ఎఫ్‌సిఐ కార్యాలయంలో స్థానిక మేనేజర్ రగల్ కిరణ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఎఫ్‌సిఐ) జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ జోషి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని ఆహార పరిపుష్టి దిశగా తీసుకెళ్లడంలో ఎఫ్‌సిఐ కృషి దాగుందని తెలిపారు. ఆహార ధాన్యాలు నిల్వ చేయడంలో దేశంలో ఎఫ్‌సిఐ తన వంతు పాత్ర పోషిస్తోందని వెల్లడించారు. డిజిఎం ఆషీస్ తక్, డివిజినల్ మేనేజర్ దుష్యంత్, ఎజిఎం క్యూసిలు మనోజ్ కుమార్, రాఘ వేంద్ర సింగ్, సిబ్బ ంది పాల్గొన్నారు.

బాలల భజనకు విశేష స్పందన

నేడు బాల బాలికలతో భజన ప్రదర్శన

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామంలోని కాపు కోదండ రామాలయం వద్ద నిర్వహించిన బాలల భజన బృందానికి విశేష స్పందన లభించిందని బాల బృందావన భజన బృందం ఆర్గనైజర్ ఎనుమల నారయణరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజులుగా బాల, బాలికలు ఉత్సాహంగా భజన నృత్యంలో శిక్షణ తీసుకుంటున్నారని, నేడు బాలికలతో భజన ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదివారం సాయంత్రం ఏడు గంటలకు ప్రారంభమయ్యే భజన కార్యక్రమాన్ని గ్రామస్తులు తిలకించి, జయప్రదం చేయాలని ఆయన కోరారు.

భజన నృత్యం చేస్తున్న బృందం

మహారాజ శ్రీ సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P No.5/2017 in O.S NO. 91 /2006
బిట్వీన్
చల్లా రమేష్ .....DHR
VS
1.ఎనిగండ్ల నాగేంద్రం
2.ఎనిగండ్లవెంకటరావు మరియు వగైరాలు
...JDR'S

To,
JDR No.4
వలివులి మంగమ్మ భర్త సీతారామయ్య
R/o నాయుడుపాలెం గ్రామం, పెదవేగి మండలం,
పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం

పై నెంబరు గల E.P లో ఆర్డర్ 21రూల్ 66 నోటీస్ నిమిత్తం శ్రీ కోర్టు వారు మి యొక్క హాజరు నిమిత్తము ది 21-02-2023 వ తేదీకి వాయిదా వేసియున్నారు.కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టు లో ఉదయం 10.30 ని:లకు స్వయముగా గాని లేదా వకీలు ద్వారా గాని హజరయి మి యొక్క ఆక్షేపణలు తెలుపు కోవలయును.లేనిచో మీ పై పరోక్షముగా తీర్మానించబడుననీ ఇందు మూలముగా తెలియ జేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వులమేరకు
వాయిదా తేదీ. 21.02.2023

బి.ఎల్.చిన్నయ్య
DHR తరుపు న్యాయవాది
సత్తెనపల్లి.
సెల్ :9848771757

మహారాజ శ్రీ సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A No. 135/2022,I.A No.134/2022,
I.A No.133/2022 in AS NO. 10/2017
బిట్వీన్
చిలకా కోటేశ్వరరావు ..... అప్పిలెంట్
VS
1చిలకా హనుమంతరావు (లేట్)
2.చిలకా అంకమ్మరావు మరియు వగైరాలు
... రెస్పాండెంట్స్

To,
R3.చిలకా సీతా, భర్త హనుమంతరావు (లేట్)
R/o కురగళ్ళు గ్రామం, మంగళగిరి మండలం,
గుంటూరు జిల్లా.
R4. చిలకా నాగేంద్రం భర్త హనుమంతరావు (లేట్)
R/o మోతడక గ్రామం,తాడికొండ మండలం,
గుంటూరు జిల్లా.
R5. చిలకా రోశయ్య తండ్రి హనుమంతరావు (లేట్)
R/O మోతడక గ్రామం,తాడికొండ మండలం,
గుంటూరు జిల్లా
R6.చిలకా త్రివేణి తండ్రి హనుమంతరావు (లేట్)
R/o నూతక్కి గ్రామం, మంగళగిరి మండలం,
గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.

పై నెంబరు అప్పీల్ లోని I.ANo.135/2022 మరియు I.ANo.134/2022 మరియు I.A No.133/2022 లలో మీ యొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు ది 20-02-2023 వ తేదీకి వాయిదా వేసియున్నారు.కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టు లో ఉదయం 10.30 ని:లకు స్వయముగా గాని లేదా వకీలు ద్వారా గాని హజరయి మి యొక్క ఆక్షేపణలు తెలుపు కోవలయును.లేనిచో మీ పై పరోక్షముగా తీర్మానించబడుననీ ఇందు మూలముగా తెలియ జేయడమైయినది .

కోర్టు వారి ఉత్తర్వులమేరకు
వాయిదా తేదీ. 20.02.2023

బి.ఎల్.చిన్నయ్య
అప్పీలెంట్ తరుపు న్యాయవాది
సత్తెనపల్లి
సెల్ :9848771757

BEFORE THE HON'BLE CHIT REGISTRAR AT ONGOLE
A.R.C . 56 OF 2022
Between:
M/s Kapil Chits (kosta) Pvt Ltd.
…..........**Plaintiff**
AND
Miriyala Nageswara Rao & Others
…....**Defendants**
OPP-1 Miriyala Nageswara Rao,
S/o:Appaiah, Aged About: 46 Years,
Occ:-APSRTC Conductor Ponnur,
R/o:D.no:5-16/1,Modukuru, Tsundur(md),
Guntur (Dist).
OPP-2 Thota Munuswamy,
S/o Mohana Rao,Aged about:44 years,
Occ: APSRTC Driver Guntur
R/o:D.no:3-115,Vellaluru Guntur
(Dist).522212.
OPP-3 Velpuri Narasimha Raju,
S/o Venkateswarlu,Aged about: 40 years,
Occ:APSRTC Driver Ponnur,
R/o:D.no:1-95, Upparapalem,
Ponnur,Guntur (Dist).522124.
OPP-4 Challa Shobhan Babu,
S/o Pandu Ranga Rao,
Aged about: 32 years,Occ:APSRTC
Conductor Ponnur,R/o D.no:
16-655/1/2,Teliphone Exchange Offiice
Piduguralla Guntur (Dist).
OPP-5 Shaik Baji Saheb.S/o Moulali
Saheb,Aged about: 42 years,Occ:
APSRTC Driver Guntur, R/0:
D.no:2-131,Main Road Kovelamudi
Guntur (dist) 522212.

NOTICE

Please take notice that the plaintiff instituted the above suit for recovery of a sum of Rs.1,79,380/- with subsequent interest and costs and the matter stands posted to 24-01-2023 at 10.30 A.M for your appearance on that day you may appear personally before the Honourable Registrar,Ongole,at 10.30AM failing which the suit will be heard and determined in your absence exparty as per law.

(BY REGISTRAR ORDER)
M/S KAPIL CHITS KOSTA PVT LTD,
Rep. Zonal legal officer.

18న కానిస్టేబుల్ అభ్యర్థులకు మోడల్ టెస్ట్

ప్రజాశక్తి-గుంటూరు : కానిస్టేబుల్ పోస్టులకు సిద్ధం అవుతున్న అభ్యర్థులకు ఈనెల 18న డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(డివైఎఫ్ఐ) నిర్వహిస్తున్న మోడల్ టెస్ట్‌ను వినియోగించుకోవాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. బ్రాడీపేటలోని డివైఎఫ్ఐ కార్యాలయంలో మోడల్ పరీక్ష పోస్టర్‌ను డివైఎఫ్ఐ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి, నోటిపికేషన్ విడుదల చేసిన తర్వాత వయోపరిమితి పెంచాలని డివైఎఫ్ఐ ఇతర సంఘాలను కలుపుకొని అనేక ఆందోళనలు చేసిందన్నారు. నోటిఫికేషన్ విడుదలకు కృషి చేయటమే కాకుండా అభ్యర్థులకు పరీక్షపై అవగాహన కల్పించటానికి మోడల్ పరీక్షల నిర్వహించటం అభినందనీయమని లక్ష్మణరావు పేర్కొన్నారు. కావున అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పరీక్షల్లో ఏఏ అంశాల్లో ముందంజలో ఉన్నాము..? ఏఏ అంశాల్లో వెనుకబడి ఉన్నామో గుర్తించి సంసిద్ధతను మెరుగుపరుచుకోవాలని సూచించారు. డిఐవెఫ్ఐ జిల్లా కన్వీనర్ వై.కృష్ణకాంత్ మాట్లాడుతూ ప్రముఖ విద్యావేత్త కెఎస్ లక్ష్మణరావు పర్యవేక్షణలో ఈనెల 18న ఏసీ కాలేజిలో రూ.100ల రిజిస్ట్రేషన్ ఫీజుతో మోడల్ టెస్ట్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇతర వివరాల కోసం 9490099992, 9100639089 నంబర్లలో సంప్రదించా లన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు ఎం.కిరణ్ కబీర్, అఖిల్, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు రూపస్, ప్రజా సంఘాల నాయకులు బి.ముత్యాలరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తదితరులు

నరసరావుపేటలో వాసవి డిగ్రీ కళాశాలలో పరీక్ష

నరసరావుపేటలో : పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట అరండల్ పేటలోని వాసవి డిగ్రీ కళాశాలలో 18 తేదీ మధ్యాహ్నం 2 గంటలకు పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు మోడల్ పరీక్ష నిర్వహించనున్నట్లు డి.వై.ఎఫ్.ఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఆంజనేయ రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రేషన్ ఫీజు రూ 100 చెల్లించాల్సి ఉంటుందని, వివరాలకు 9573067224 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

వైసిపిలో మారుతున్న సమీకరణలు

వీక్షణం

పల్నాడు, గుంటూరు జిల్లాలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు ఎప్పుడైనా జరగవచ్చుననే భావనతో రాజకీయంగా ఎత్తుకు పై ఎత్తులు ఊపందుకుంటున్నాయి. షెడ్యూలు ప్రకారం ఎన్నికలు జరుగుతాయని ప్రభుత్వ పెద్దలు ఒక వైపు చెబుతున్నా ముందస్తు ఎన్నికలను మాత్రం వైసిపి నాయకులు కొట్టిపారేయలేకపోతున్నారు. దీంతో షెడ్యూలు కన్నా ఏడాది ముందే ప్రధాన రాజకీయ పార్టీల్లో మాత్రం ఎన్నికల వేడి ప్రారంభం అయింది. అభ్యర్థుల ఎంపికపై వైసిపి ఇప్పటికే దృష్టి సారించింది. గడప గడపకు మన ప్రభుత్వం పేరుతో పరోక్షంగా వైసిపి ఎన్నికల ప్రచారం దాదాపుగా మొదటి దశ పూర్తి చేసింది. బాదుడే బాదుడు, ఇదేం కర్మ కార్యక్రమాలతో టిడిపి కూడా ప్రజల్లోకి వెళ్తుంది. వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చే విషయంలో వైసిపి అధినాయకత్వం ఇప్పటికే సిట్టింగ్‌లను మానసికంగా సిద్ధం చేస్తోంది. కొంత మందికి అవకాశం ఇవ్వబోవడం లేదని సున్నితంగా చెబుతున్నారు. కొంత మందికి చెప్పకుండానే కొత్త వారి కోసం అన్వేషణ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో వైసిపి పరిశీలకులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, మర్రి రాజశేఖర్ తదితరులు ఇప్పటికే నియోజకవర్గాల వారీగా సమీక్షలు చేస్తున్నారు. తాడికొండలో డొక్కా మాణిక్య వర ప్రసాద్ స్థానంలో నియమించిన అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్‌కు కూడా పూర్తి స్థాయిలో పట్టు సాధించకుండా పలువురు నేతలు పావులు కదుపుతున్నారు. తాను రాజ్యాంగ బద్ధంగా ఎన్నికయిన ఎమ్మెల్యేని కనుక తనకే అధికారిక కార్యక్రమాలపై హక్కులు ఉంటాయని, సమన్వయకర్తలు పార్టీ వ్యవహారాలకు పరిమితం కావాలని ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి సంచనల ప్రకటన చేశారు. వైసిపి జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన తరువాత డొక్కా మాణిక్య వర ప్రసాద్ మౌనంగా ఉంటున్నారు. వీరు ముగ్గురు కాకుండా మరొక అభ్యర్థిని రంగంలోకి తీసుకువస్తారనే ప్రచారం కూడా పార్టీలో విన్పిస్తోంది. గుంటూరు పశ్చిమ, గుంటూరుతూర్పు, పొన్నూరు తదితర నియోజకవర్గాలపై కూడా వైసిపి విభిన్న రూపాల్లో సర్వే నిర్వహిస్తోంది. ప్రశాంత్ కిషోర్‌కు చెందిన ఐ.ప్యాక్ బృందాలు ఇచ్చిన నివేదిక ప్రకారం పలు మార్పులు ఉంటాయని చెబుతున్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట, గురజాలలో కూడా సర్వే జరుగుతోంది. గత నాలుగు ఏళ్లుగా పెదకూరపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకు అనుచరుడుగా ఉన్న కంచేటి సాయితో విబేధాలు రావడం ఈ నియోజకవర్గంలో పార్టీకి చాలా ఇబ్బంది అని చెబుతున్నారు. సాయిని పార్టీ నుంచి బహిష్కరించడంతో ఈ నియోజకవర్గంలో కూడా సమీకరణలు మారుతున్నాయి. నియోజకవర్గంపై కంచేటి సాయికి బాగా పట్టు ఉందని తెలుసుకున్న తెలుగుదేశం నాయకులు ఆయన్ను టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వద్దకు తొడ్కొని వెళ్లారు. కంచేటి సాయి సహకారంతో ఈ నియోజకవర్గంపై పట్టు సాధించాలని యోచిస్తున్నారు. మరో వైపు ఎన్నికలకు కొన్ని నెలలముందే వైసిపిలోని కొంత మంది కీలకనాయకులకు టిడిపి గాలం వేస్తోంది. ఇప్పటికే ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎంపిని టిడిపిలోకి తీసుకురావాలని గత కొంత కాలంగా ఆ పార్టీ నాయకులు పావులు కదుపుతున్నారు. ఈ ప్రయత్నాలు ఇంకా ఒక కొలిక్కిరాలేదు.

(ఎ.వి.డి.శర్మ)